# A REPORT

# On

# Consumer Awareness Activity

*1. An Exhibition*

*on Weights & Measures and Food Provisions*

*17th December' 2016*

*2. An Awareness Meet*

*Organized by CRPO President Sri C.Mohan*

*on 4th March'2017*


**By**

***Consumer Club 2016-17***

**Convener :** **Dr T. Mahadeva Reddy, Lecturer in Commerce**

**Members :** **1. Y. Vijaya Brunda , In Charge - Dept. of Commerce**
**2. K. Ramachandrudu ,Lecturer in Economics**

**Students Members :** **1. K. Thulasi III B.Com (CA).,**
**2. G. Pushpalatha III B.Com (CA).,**
**3. B. Harika III B.Com (Gen).,**

## 1. Program on Awareness Program of Consumerism - 17th Dec'2016 at 10 am

Hearty welcome to young consumers of India. (Shall I specially address mobile consumers of India ? ). We all gathered here to remember our rights & responsibilities as Consumers in India and to know about the Law relating to different Departments under Ministry of Consumer Affairs.

India is celebrating National Consumers' Day on 24th Dec every Year. On the eve of celebrating " Movement of Consumerism" on completion of 30 years of enactment of The Consumer Protection Act in 1986 on 24th Dec 1986 - this awareness program is organized by the Department of Commerce and Committee on Consumer Awareness of our College.

I feel privileged to invite our Guests on to the Dias for it's success.

1. I start with, Dr S. Padmavathi garu – Our beloved Principal , a motivational force behind us for practical learning, is humbly requested to Chair the occasion. Thank you Ma'm. Now I request Kum Saira Bhanu Final B.Com (CA) to greet her with a flower bouquet.
2. Now, I am happy to invite Sri Y. Mohan garu President, Consumer Rights Protection Organisation ( CRPO ), India on to the dias and enlighten our students with his valuable words on Consumerism. He is the person behind the screen to organize this program with a fatherly affection towards you students.

   I request Kum S. Aparna Final B.Sc ( MECS) to extend a flowery welcome.
3. I extend a hearty welcome to Sri Y.G.Sankar garu, Inspector Dept. of Legal Metrology, Anantapur to occupy the chair and on behalf of our students , Miss P.Vanaja III B.Com extends a warm welcome with a Rose bouquet.
4. RTI , a very regular term we listen to. Sri P. Chalapathi garu, State Convenor , RTI , Ananthapuramu graced the occasion with his presence at the shortest notice of the program. Being grateful for his affection, I request him to come on to the dias to be a successful partner of the program.

   Miss G. Pushpalatha, a student of III B.Com(CA) is requested to greet him with a bouquet.
5. Now, I request our Sri T. Mahadeva Reddy garu, Lecturer in Commerce, a key person in arranging the program, to occupy the chair being Convenor, Committee on Consumer Awareness in our college.

   Kum C. Sivamma III B.Com (CA) is ready to show her respect with a bouquet.

   Thank you sir.

   I , being the member of College Committee on Consumerism, invites you all students and Staff for the success of this knowledgeable program in

our college. Hoping for the best utilization of the program , Now I request Our Principal to start the program .          Thank you ma'm.

---

<u>Program Schedule</u>

1. Prayer : Kum Anitha , III B.Com (Comp.Appls) ( 10. 30 am)
2. Opening Remarks : The Principal ( 10.40 am)
3. Address by the Guests :
   - i) Sri Y. Mohan, President - CRPO, Anantapuramu. ( 10. 55 am)
   - ii) Sri Y.G. Sankar, Inspector, Dept. of Legal Metrology, Atp. ( 11.10 am)
   - iii) Sri P. Chalapathi, State Convenor RTI ( 11. 25 am)
   - iv) Sri Dr T. Mahadeva Reddy ( 11. 35 am)

   Students Speeches :

   a) S. Afya III B.Sc ( MECS) speaks on Consumer Protection Act' 1986

   b) P. Susmitha III B.Com (CA) on Consumer Protection Act '1986

   c ) K.Anitha III B.Com (CA) speaks on RTI Act'2005
4. Vote of Thanks – by Sri Dr T. Mahadeva Reddy
5. Proceeding for Exhibition : Y.V. Brunda. ( 11.45am )

All are requested to proceed for the long awaited program. 12 to 2pm

2.30 to 3.30 pm

# Report

Every human being on the earth is a Consumer. In order to understand the important features of The Consumer Protection Act '1986, the awareness program is arranged. Sri Y. Mohan , President ,CRPO- India ,enlightened the students on main aspects of Consumer Protection Act ' 1986 i.e., Rights of Consumers, Redressal machinery and about District Forum. He highlighted the points of care to be taken before and on purchasing Goods and availing various Services. The procedure for complaining to the Consumer Court with value limits. The importance of Consumer Day on 24th December every year is also highlighted with history of Consumer movement in the Western countries..

Department of Legal Metrology, Ananthapur is requested to participate in the activity and they took keen interest by arranging the exhibition. The Inspector – Sri Y.G. Sankar -Weights & Measures , explained the different cheating measures adopted by the traders and the precautions to be taken by the consumers with live examples exhibited before the students.

Dr V. Nageswara Rao, Gazetted Inspector – Food, Anantapuramu had shown adulteration of food items in the day today life and precautions to be taken provisions – like adulteration of Tea, Dal , Branded Oils, Vegetables, Milk, Food colours, Salt, Turmeric powder, Purified drinking water bottles, Cool drinks, Spices etc and care to be taken on "Used by Date". The role of Food Safety Standards Act in protecting consumers interest.

State Convenor, RTI Act' 2005 - Sri P. Chalapathi gave some important sections related to students under RTI along with its history and importance in modern life.

**Addresses given :**

1 Anantapur District Consumer Forum
*District Court Premises, Anantpur 515001*
***Phone / Mobile / Fax**: 08554-220893, 9866661418*

2. Inspector, Weights & Measures Department,
Phone No : 08554 – 297179,
No : 8309336656 ( for message of Complaint from 10 am to 5 pm )

| | |
|---|---|
|  S. Sairabahanu III B.Com (CA)<br>Welcoming Principal with a Bouquet |  Aswini III B.Com (CA)<br>Welcoming sri Y. Mohan with a Bouquet |

**Photos on Consumer Awareness Program on 17th Dec'2016**



Y. Mohan  President , CRPO, India



Y.G. Sankar
Inspector, Dept. of Legal Metrology, Atp.



Sri V. Nageswara Rao demonstarting Food Provisions







Dr V. Nageswara rao , Gazetted  Inspector,  Dept. of  Food & Adulteration , Atp.




Sri  P. Chalapathi, State Convener, RTI




As a token of  honour,  Momento is presented




P. Susmitha,  III B.Com (CA) speaking on Consumer Protection Act'1986



S. Afia III B.Sc ( MSCS ), Speaking on Consumer Protection Act'1986.

# ముందు జాగ్రత్తతోనే అక్రమాలకు అడ్డుకట్ట

**అనంతపురం సెంట్రల్:** ముందు జాగ్రత్తలతోనే తూకాల్లో మోసాలు అరికట్టవచ్చని తూనికలు, కొలతలశాఖ సీఐ శంకర్ సూచించారు. వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా జేఎన్టీయూ సమీపంలోని కేఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తూకాలతో ఎలా మోసం చేస్తారనే విషయంపై స్టాల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ కొందరు వ్యాపారులు నాసిరకం, కల్తీతోపాటు తక్కువ తూకాలతోనూ వినియోగదారులను మోసం చేస్తున్నారని, కొనుగోలు సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ఎక్కడైనా మోసాలకు పాల్పడితే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. ఫుడ్ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావు, వినియోగదారుల ఫోరం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వస్తువుల కొనుగోళ్లలో మోసపోవద్దు

**అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే:** వస్తువు ఏదైనా కొనే ముందు దానిపై తయారు చేసిన కంపెనీ, అమ్మకం ధర, తూకం, వినియోగ గడువు పరిశీలించాలని తూనికలు, కొలతలశాఖ తనిఖీ అధికారి శంకర్ సూచించారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా నగరంలోని కెఎస్ఎన్ బాలికల డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వస్తువు పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. వంటనూనె, తదితర ఆహార పదార్థాలను బ్రాండెడ్ కంపెనీ వస్తువులు కొనుగోలు చేయాలని ఆహార భద్రత పరిరక్షణ జిల్లా అధికారి నాగేశ్వరరావు సూచించారు. పాలు, పెరుగు తదితర వస్తువుల కొనుగోలు సమయంలో తయారుదారు వివరం, వినియోగ గడువు తదితరాలు కొనాలన్నారు. కొన్ని హోటళ్ల నిర్వాహకులు కొనుగోలు దారులను ఆకర్షించడానికి బిర్యానీ, మిఠాయి, తినుబండారాలపై పరిమితికి మించి రంగులు వినియోగిస్తారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, యూఎఫ్ఆర్టీఐ రాష్ట్ర కన్వీనరు చలపతి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారి

## 2. Photos on Consumer Awareness Meet on 4th March'2017

At 11 am an awareness meeting was organized by CRPO- President Sri C. Mohan

**Venue**: Police Meeting Hall , Police Grounds

**Guests** : 1. Sri P.S.R.N.T. Swamy Asst. Commissioner, Dept.of Legal Metrology, Ananthapuramu.
2. Justice Kamalakara Reddy, Ananthapuramu.
3. Sri Madan Gopal , Ex Chairman, APPSE.
4. Sri P.Paramesham , General Secretary, RTI.
4. Sri C. H. Haribabu , National Vice-President, Consumer Confederation Council of India ; NGOs related to Consumerism

A magazine " Consumer King " was released with a CD on Consumerism Movement.

















Pamphlets on the purpose of awareness meeting



REGD. NO. 4/1220/67/2015

# వినియోగదారుల హక్కుల రక్షణ సంస్థ

# CONSUMER RIGHTS PROTECTION ORGANIZATION

Admin. Office: 12-3-85, Sai Nagar, ANANTHAPURAMU (AP) - 515 001
Mail : crpo.india@gmail.com, Ph: 08096304404, 09059709394.

## వినియోగదారుడా మేలుకో!

ఉదయం నిద్రలేచింది మొదలు రాత్రి పడుకొనేవరకు మనం వివిధ రకాల వస్తువులను కొంటుంటాము మరియు సేవలను వినియోగించుకొంటాము. అయితే డబ్బుకు తగ్గ వస్తువులు కానీ, సేవలను కానీ పొందలేకపోవుచున్నాము.

నేటి ఆధునిక కాలంలో ఎక్కడ చూసినా కల్తీలు, నకిలీలు, అనుకరణలు, తూకంలో మోసం, నాణ్యతలో లోపం, ధరలలో తేడాలు, ప్రత్యేక డిస్కౌంట్ అంటూ, ఒకటి కొంటే ఒకటి ఉచితం అంటూ, కోట్లు వెచ్చించి తప్పుడు ప్రకటనలు ఇస్తూ వినియోగదారులను అయోమయంలో పడేస్తున్నారు.

ఒకప్పుడు పాలలో కేవలం నీటిని మాత్రమే కలిపేవారు. అయితే నేడు యూరియా, డిటర్జెంట్ పౌడర్ వంటి భయంకరమైన రసాయనాలు కలుపుతున్నారు. కారంపొడిలో ఇటుకపొడి, ధనియాల పొడిలో తవుడు, రంపంపొట్టు, పసుపులో బియ్యంపిండి, మిరియాలలో బొప్పాయి విత్తనాలు, గసగసాలలో చిన్నచిన్న పిల్లల ముక్కలు, కాఫీ పొడిలో చింత, ఈత విత్తనాల పొడి, వంటనూనెలలో కళేభరాలను మసలబెట్టి తీసిన నూనెలు, రసాయనాల ద్వారా మగ్గబెట్టిన పండ్లు, కృత్రిమ కలర్లు, కావేవీ కల్తీకి అనర్హమంటూ అన్నింట కల్తీలు, నకిలీలు, అనుకరణలు. ఫలితంగా భయంకరమైన రోగాల బారినపడి అటు ఆరోగ్యపరంగానూ ఇటు ఆర్థికంగాను చాలామంది తీవ్రంగా నష్టపోతున్నారు. ఆసుపత్రులు, ఇన్సూరెన్స్‌లు, బ్యాంకింగ్ వంటి సేవా రంగాలు సైతం ఘోరమైన మోసాలు జరుగుతున్నాయి.

ఆర్థిక వ్యవస్థకు కేంద్రబిందువైన వినియోగదారుడు నష్టపోకూడదన్న ఉద్దేశ్యంతో మొదటిసారిగా అమెరికాలో 1962 మార్చి 15వ తేదీన వినియోగదారు హక్కుల రక్షణ చట్టాన్ని అమలుచేయడం జరిగింది. దీనిని అంతర్జాతీయ హక్కుల రక్షణ వినియోగదారుల దినోత్సవంగా జరుపుకుంటాము, మనదేశంలో కూడా 1986 డిసెంబర్ 24వ తేదీన వినియోగదారుల రక్షణ చట్టాన్ని అమలుచేయడం జరిగింది. దీనినే జాతీయ వినియోగదారుల దినోత్సవంగా జరుపుకుంటున్నాము.

వినియోగదారులకు రక్షణగా నిలుస్తున్న ఈ 1986 రక్షణ చట్టాన్ని మరింత ఉధృతంగా ప్రజలలోకి తీసుకెళ్ళి, కల్తీలకు, నకిలీలకు, నాసిరకం సేవలకు విరుద్ధంగా, కల్తీరహిత సమాజం కోసం పాటుపడుతున్నది "కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్".

స్వచ్ఛతకు మారు పేరుగా నమ్మే తల్లిపాలలో సైతం విషం తాలూకు ఆనవాలు కన్పిస్తున్నాయంటే, బియ్యం, కోడిగుడ్డులాంటివి సైతం సింథటిక్‌తో తయారుచేయబడి, మనకు తెలియకుండానే ఆహారంగా తీసుకొని విషతుల్యంగా మన శరీరాలు మారుతున్నదంటే పరిస్థితులు ఎంత విషమంగా వుంటున్నాయో అర్థం చేసుకోవచ్చు.

రండి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్‌లో భాగస్వాములు కండి. సమాజసేవకుతోడ్పడండి. వేయి మైళ్ళ దూరమైనా మొదట ఒక అడుగుతోనే ప్రారంభమవుతుంది. ఒక్కరు చేస్తే సాయం, నలుగురు చేస్తే సేవ, ఆ నలుగురికి ఇంకో నలుగురు తోడైతే అది సమాజ సేవ.

(AREA OF WORK - ENTIRE INDIA) REGD. NO. 4/1220/67/2015

# CONSUMER RIGHTS PROTECTION ORGANIZATION

**(INTERDEPENDED SERVICE ORGANIZATION)**

Admin. Office: 12-3-85, Sai Nagar, Ananthapuramu, AP - 515 001

Mail : crpo.india@gmail.com, Ph: 08096304404, 09059709394.

## Preface:

CRPO is independent voluntary organization established to raise the voice against and fight for consumer rights.

It is fact that the modern world adulteration, duplication and the shortcomings in providing services are found glaringly. Once water was mixed in milk but now urea and detergent powder are the regular ingredients of milk. Every essential commodity are no exception to adulteration. Thus the health of the consumer is threatened to be spoiled.

Even in the areas of manufacturing, business, and economic life there is widespread cheating and exploitation. In the services like banking, insurance and health etc. the consumer, who is the focal point in the world's economic development is also exploited to maximum extent.

## Our Vision :

In this background with the intention of protecting the rights of consumer **"Consumer Rights Protecting Organization"** has been established.

## Our Mission:

The main aim of CRPO is to educate people about consumer rights and to design and conduct various awareness programmes and work shops to the people protection.

## Our Methodology:

To work all over India through **"Consumer Rights Protection Organization"** Organizing Committees, National, State, District, Tehsil and Village level will be formed.

Lets come Together and Toil together to built a clean and Developed Society.

# ఫుడ్ సేఫ్టీ డిపార్టుమెంటు, అనంతపురము జిల్లా

## ఆహార కల్తీనిగుర్తించే విధానాలు

| పదార్థము పేరు | కల్తీ పదార్థము | నష్టములు | పరీక్ష |
|---|---|---|---|
| కంది పప్పు (పప్పు పదార్థములు) | కేసరి పప్పు (లంకపప్పు) | పక్షవాతము | కొంచెము కందిపప్పును పరీక్షనాళికలో తీసుకొని 5 మి.లీ సజల హైడ్రోక్లోరికామ్లము వేసి కలిపి 15 ని.ల సేపు ఉంచండి. గులాబి రంగు (పింక్) కనిపించినట్లయితే కందిపప్పులో కేసరి పప్పు కల్తీ ఉన్నట్లుతెలుస్తుంది. |
| పప్పు పదార్థములు | మిఠాయిరంగు ( మెటానిల్ ఎల్లో ) | కాన్సర్ సంబంధిత వ్యాధులు | ఒక పరీక్ష నాళికలోకొంచెము పప్పును తీసుకొని దానిలో కొంచెము నీరు, హైడ్రోక్లోరికామ్లము కలపండి. గులాబి రంగు పరీక్షనాళికలో కనిపించినట్లయితే మోటానిల్ ఎల్లోతో కల్తీ జరిగిందని తెలుస్తుంది. |
| మసాలా ద్రవ్యములు పసుపు, కారము కర్రీపొడరు | నిషిద్ధమైన రంగులు | రక్తహీనత, మూర్ఛలు గ్రుడ్డితనం కాన్సరు సంబంధిత వ్యాధులు | కొంచెము పొడిని తీసుకొని, ఈథర్‌లో వేసి కడిగి, 1 : 3 గంధకి కామ్లము ($H_2SO_4$) కలపండి. ఎరుపురంగు కనిపించినట్లయితే ఇచ్చిన పదార్థములో కృత్రిమరంగు కలిపారని తెలుస్తుంది. కొంచెము నీరు కలిపిన తరువాత కూడ రంగు పోకుండా ఉన్నట్లయితే కృత్రిమ రంగు కలిపారని తెలుస్తుంది. |
| ధనియాలపొడి | ఉప్పు | ఆర్థిక నష్టం | 5 గ్రాముల ధనియాల పొడిని కొద్దిగా నీళ్ళు కలిపి కొద్దిగా సిల్వర్‌నైట్రేట్ వేయండి. తెల్లటి ప్రెసిపిటేట్ ( అవక్షేపము ) వచ్చినట్లయితే ధనియాల పొడిలో ఉప్పు కల్తీ ఉన్నదని తెలుస్తుంది. |
| పసుపు పొడి | లెడ్‌క్రోమేట్<br>మిఠాయిరంగు | రక్తహీనిత మూర్ఛలు గ్రుడ్డితనము కాన్సరుసంబందిత వ్యాధులు | కొద్దిగా పసుపుపొడిని తీసుకొని దానికి 1:7 గంధకికామ్లమును ($H_2SO_4$) వేసి ఒకటి రెండు చుక్కలు డైఫినైల్ కార్బజైడ్ వేయండి. ఎరుపురంగు వచ్చినట్లయితే పసుపులో లెడ్‌క్రోమేట్ ఉన్నట్లు తెలుస్తుంది కొద్దిగా పసుపుపొడిని తీసుకొని హైడ్రోక్లోరికామ్లమును (HCL) కలపండి. ఊదారంగు కన్పించినట్లయితే పసుపుపొడిలో మిఠాయి రంగుతో కల్తీ ఉన్నదని తెలుస్తుంది. |
| నూనెలు క్రొవ్వు పదార్థములు | ఆముదము | ఆర్థిక నష్టం | ఒక చిన్న పరీక్షనాళికలో 1 మి.లీ. నూనెనుగాని, క్రొవ్వు పదార్థమును గాని తీసుకొని 10 మి.ల. ఎసిడిఫైడ్ పెట్రోలియం ఈథర్‌ను వేసి బాగుగా కలిపి, ఒక చుక్క గాఢసల్ఫ్యూరికామ్లముతో తయారు చేయబడిన అమ్మోనియం మోలిబ్డేట్ ద్రావణమును వేయండి. వెంటనే పరీక్షనాళిక అడుగు భాగము నుండి మబ్బు తెర ఏర్పడినట్లయితే మనము తీసుకొన్న నూనె, ఆముదము (నూనె) తో కల్తీ చేయబడినదని తెలుస్తుంది. |
| ఆవాలు నూనె | ఆర్జిమోన్ నూనె | కంటిచూపు పోవుట గుండె | 5 మి.లీ. నూనెలో 5 మి.లీ. గాడ నత్రికామ్లం బాగుగా కలపండి. రెండు నిమిషముల తరువాత ఆమ్లద్రావణములో ఆరంజ్, ఇటుక |

| | | | |
|---|---|---|---|
| నెయ్యి | వనస్పతి | ఆర్థిక నష్టం | 5 మి.లీ. నెయ్యిలో 5 మి.లీ. గాఢ హైడ్రోక్లోరికామ్లము కలిపి 0.4 మి.లీ. 2% ఫర్ఫ్యూరాల్ ద్రావణమును వేసి రెండు నిమిషములు బాగుగా కలపండి. ఇటుకరాయి రంగుగాని, ఎరుపురంగుగాని కనిపించినట్లయితే మనం తీసుకొన్న నెయ్యి వనస్పతితో కల్తీ చేయబడినదని తెలుస్తుంది. (ఫర్ఫ్యూరాల్ బదులు పంచదారను కూడా వాడవచ్చును) |
| | కృత్రిమ రంగులు | కాన్సర్‌సంబంధిత వ్యాధులు | 2 గ్రా॥ల వడబోసిన నెయ్యిని ఈథర్‌లో కరిగించి చెండు భాగములు చేసి ఒక భాగమునకు 1 మి.లీ. హైడ్రోక్లోరికామ్లమును, రెండవ భాగమునకు 1 మి.లీ. సోడియం హైడ్రాక్సైడ్ (10%) వేసి బాగుగా కలపండి. కొద్దిసేపు ఆగిన తరువాత ఆమ్లపు పొరలో ఎరుపురంగు కాని క్షారపు పొరలో పసుపురంగు లేదా **Pink** గాని కన్పించినట్లయితే తీసుకొన్న పదార్థము కృత్రిమరంగులతో కల్తీ చేయబడినదని తెలుస్తుంది. |
| వక్కపొడి సుగంధ ద్రవ్యములు (పొడి) | ఇసుక **(Sand)** ధూళి **(Dust)** మట్టి **(Earth)** | ఉదరసంబంధిత వ్యాధుల చిన్న ప్రేవులను పాడు చేయుట ఎపెండిసైటిస్ | పరీక్ష చేయవలసిన పదార్థమునకు 10 మి.లీ. కార్బన్‌టెట్రాక్లోరైడ్‌ను కలిపి 10 ని.లు బాగుగా కలపండి, 5 ని.ల తరువాత పరీక్షనాళిక అడుగుభాగములో ఇసుక, దుమ్ము, మట్టి కన్పిస్తాయి. |
| జున్ను, కోవా పాలపొడి | బియ్యపుపిండి **(Starch)** | ఆర్థిక నష్టం | పరీక్షనాళికలో కొంచెము పదార్థము తీసుకొని దానికి రెండు మూడు చుక్కలు అయోడిన్ ద్రావణమును కలిపి వేడిచేసి చల్లబరచండి. నీలి రంగు పరీక్షనాళికలో కన్పించినట్లయితే బియ్యపు పిండి **(Starch)** కల్తీ చేసినట్లు తెలుస్తుంది. |
| పాలు | బియ్యపుపిండి **(Starch)** | ఆర్థిక నష్టం | పరీక్ష నాళికలో 5 మి.లీ.పాలు తీసుకొని, వేడిచేసి, చల్లపరచి, రెండు మూడు చుక్కలు అయోడిన్ వేసిన వెంటనే నీలిరంగు వచ్చినట్ల యితే పాలను బియ్యపు పిండితో **(Starch)** కల్తీ చేసినట్లు తెలస్తుంది. |
| కాఫీ పొడి | చికోరి వేయించిన ఈతకాయలు పొడి చింతగింజల పొడి | ఆర్థిక నష్టం ఆర్థిక నష్టం | కొంచెము కాఫీపొడి నీళ్ల గ్లాసులో చల్లండి. కాఫీ పొడరు నీళ్లమీద తేలుతుంది. చికోరి ఉన్నట్లయితే గ్లాసు కిందకు చేరుతుంది. అడుగు భాగమున రంగు కూడా కనబడుతుంది. కొద్దిగా కాఫీ పొడిని వడపోత కాగితము మీదవేసి 1% సోడియం కార్బనేట్ ద్రావణమును చల్లండి. వేయించిన ఈతకాయల పొడిగాని, చింతగింజల పొడిగాని ఉన్నట్లయితే ఎరుపురంగు కనిపిస్తుంది. |
| తేనె | పంచదార,బెల్లం | ఆర్థిక నష్టం | 5 మి.లీ. తేనెకు 5 మి.లీ. ఈథర్‌ను వేసి కలిపి బాగా కలపండి. తరువాత ఈథర్ పొరను ఒక గ్లాస్ ప్లేటులో వేసి, 2 లేక 3 మి.లీ. రిసార్సినాల్‌ను ద్రావణము (1 మి.లీ. రిస్సార్సినాల్‌ను 5 మి.లీ. హైడ్రోక్లోరికామ్లముతో కలపండి) వేయండి. గాజు ప్లేటు మీద ఎరుపు రంగు కనిపించినట్లయితే తేనెలో పంచదార కాని బెల్లం గాని ఉన్నదని చెప్పవచ్చును. |
| మిరియాలు | బొప్పాయి గింజలు | ఆర్థిక నష్టము | ఒక గాజు బీకరులో కొంచెము మిరియాలు తీసుకొని దానిలో కొంచెము కార్బన్‌టెట్రాక్లోరైడ్‌ను వేయండి. మిరియాలు బీకరు అడుగునకు, బొప్పాయి గింజలు నీటిపై భాగమునకు తేలుతాయి. |



గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు
ముఖ్యమంత్రివర్యులు, ఆంధ్రప్రదేశ్



గౌ॥ శ్రీమతి పరిటాల సునీత గారు
ధరల పర్యవేక్షణ, వినియోగవ్యవహారాలు,
ఆహారం, పౌరసరఫరాల శాఖ

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
# లీగల్ మెట్రాలజీ శాఖ
## అనంతపురము జోన్
(అనంతపురము జిల్లా & చిత్తూరు జిల్లా)

CONTROLLER OF LEGAL METROLOGY A.P.
BUY WITH AWARENESS

**NO MORE NO LESS
JUST EXACT**

**తూనికలు కొలతలు
విషయములో వినియోగదారులు
తీసుకోవలసిన జాగ్రత్తలు**

1. బంగారు ఆభరణాలు
2. పెట్రోలు పంపులు
3. ప్యాకేజ్డ్ కమాడిటీస్
4. ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్స్
5. త్రాసులు
6. కౌంటర్ స్కేల్స్
7. తూనికలు
8. కొలతలు
9. ఆటోమీటర్లు / టాక్సీమీటర్లు

### 1. బంగారు ఆభరణాలు కొనుగోలు చేయునప్పుడు :

- రాళ్ళ ఆభరణాలల్లో, బంగారానికి, రాళ్ళకు వేరు వేరుగా తూకం వేస్తున్నారో లేదో గమనించండి.
- మీరు ఖరీదు చేసిన బంగారం యొక్క రశీదు (బిల్లు) లో స్వచ్ఛత (క్యారటేజ్) తెలియపరిచారో లేదో తప్పనిసరిగా గమనించండి.
- రశీదు (బిల్లు) లో స్వచ్ఛత (క్యారటేజ్)కి అనుగుణంగా బంగారము గ్రాము ధర ఉందో లేదో గమనించండి
- బిల్లులో నికర బరువు ధర, స్వచ్ఛత (క్యారెట్) వంటి వివరాలు ఉన్నాయో లేదో గమనించండి
- బంగారం కొనేటప్పుడు ఒక మిల్లీ గ్రాము వరకు ఖచ్చితత్వం గల ఎలక్ట్రానిక్ మిషన్‌ను వాడుతున్నారో లేదో గమనించండి.
- బంగారం తూచే ఎలక్ట్రానిక్ మిషన్‌లపై లీగల్ మెట్రాలజీ శాఖ వారి సీల్ ఉందా లేదా గమనించండి.

### 2. పెట్రోలు పంపులు :

- పెట్రోలు లేదా డీజిల్ పంపు నుండి వాహనములలో ఇంధనము నింపుటకు ముందు సంబంధిత పంపుయొక్క మీటరు రీడింగ్స్ అన్నీ సున్నా స్థాయికి వచ్చిన తర్వాతనే వారి వారి వాహనాల్లో పెట్రోలు / డీజిల్ నింపుకొనవలెను.
- డిస్‌ప్లేలో పెట్రోలు లేదా డీజిల్ ధరను, వాహనములో ఇంధనమును తీసుకొనుటకు ముందు, తరువాత గమనించగలరు.
- పెట్రోల్ బంకు బాయ్స్ / సేల్స్ బాయ్స్ మిమ్ములను మాటల్లో పెట్టి దృష్టిమరలించి రీడింగ్ జంప్ చేయుటకు ప్రయత్నిస్తున్నారేమో జాగ్రత్తగా గమనించండి.
- మీరు కొన్న పెట్రోల్ / డీజిల్ నకు సరియైన ధరను చెల్లిస్తున్నారో లేదో గమనించి బిల్లు తీసుకొనగలరు.
- ఏదైన అనుమానము ఉన్న ఎడల ప్రతి పంపు నందు డిపార్ట్‌మెంట్ వారిచే సరిచూచి ముద్రవేయబడిన ఐదు లీటర్ల పరిమాణముగల కొలత పాత్ర ద్వారా పంపులు ఇస్తున్న పెట్రోలు / డీజిల్ పరిమాణాలను సరిచూచుకొనవచ్చును.
- మీరు కొన్న పెట్రోల్ నాణ్యత మీద అనుమానం ఉన్నట్లయితే పెట్రోల్ బంకువారి దగ్గర ఉన్న ఫిల్టర్ పేపర్ తీసుకొని ఒక చుక్క పెట్రోల్ దానిపై వేసి రెండు నిమిషాలలో ఎటువంటి మరక లేకుండా ఆవిరి అవుతుందో లేదో గమనించండి.
- పెట్రోల్ బంకు డీలరు వారు ఉపయోగిస్తున్న పెట్రోల్ / డీజిల్ పంపులు లీగల్ మెట్రాలజీ శాఖ వారిచే సరిచూసి సీల్ వేయబడినదో లేదో గమనించగలరు.

### 3. ప్యాకేజ్డ్ కమాడిటీస్ :

- ప్రతి ప్యాకేజ్‌పైనా తయారీదారుని పూర్తి చిరునామా / వస్తువు యొక్క పేరు / నికర బరువు, కొలత లేదా నెంబరు / తయారు చేయబడిన తేది (నెల మరియు సంవత్సరము) / గరిష్ఠ అమ్మకపు ధర / కస్టమర్ కేర్ యొక్క నెంబరు, చిరునామా, టెలిఫోన్ నెంబరు మరియు ఈ-మెయిల్ అడ్రస్ ముద్రించబడి వున్నవా లేదా అనునది గమనించవలెను.
- గరిష్ఠ చిల్లర ధర (M.R.P.) కన్న ఎక్కువ ధరకు అమ్మరాదు.

### 4. ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్స్ :

- సంబంధిత ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ మీటర్ రీడింగ్స్ సున్నా స్థాయికి వచ్చిన తర్వాతనే పదార్థములను తూకము గురించి వేయింగ్ మెషీన్ నందు వుంచవలెను.
- వారివద్ద ఉన్న Standard Weight ను కాటాపై ఉంచి, ఆ బరువుకు సమానమైన రీడింగు (Correct Reading) Display లో కనబడుతుందో లేదో గమనించగలరు.

### 5. త్రాసులు :

- కూరగాయలు కాని మరే ఇతర పదార్థములను కానీ తూకము ద్వారా కొనుగోలు చేయునప్పుడు వినియోగదారుడు సంబంధిత త్రాసు విషయములో ఈక్రింది విషయాలను గమనించవలసియుండును.
- త్రాసు తప్పనిసరిగా యేదైనా ఒక కొక్కెమునకు (స్టాండుకు) వ్రేలాడదీయబడి వుండవలెను. త్రాసును ఎటువంటి పరిస్థితుల్లో కూడా చేతిని ఉపయోగించి వాడకూడదు.
- త్రాసుయొక్క పళ్ళెములను కేవలము ఇనుప గొలుసులచే వేలాడబడి యుండవలెను. ఎటువంటి పరిస్థితులలోను దారములతో వేలాడదీయకూడదు.

### 6. కౌంటర్ స్కేల్స్

- పదార్థములను తూచే ముందుగా కౌంటరు స్కేలు యొక్క పళ్ళెముల రెండు సూచికలు ఖచ్చితముగా ఒకదానికెదురుగా మరొకటి వుండునట్లు చూడవలెను. ఆ తరువాతనే తూకపు రాయిని సంబంధిత పళ్ళెములో వుంచునట్లు చూడవలెను.

### 7. తూనికలు :

- ప్రతి తూనిక అడుగుభాగమున సదరు లీగల్ మెట్రాలజీ అధికారులచే సరిచూచి ముద్రవేయబడి ఉన్నదా? లేదా? అనునది గమనించవలెను. సరిచూచి ముద్రవేయబడిన తూనికలు ఉపయోగించి మాత్రమే వస్తువులను కొనుగోలు చేయవలెను.

### 8. కొలతలు :

- ప్రతి కొలతపాత్ర తప్పనిసరిగా లీగల్ మెట్రాలజీ అధికారులచే సరిచూచబడి ముద్రవేయబడి వున్నదా? లేదా? అనునది గమనించవలెను.
- ప్రతి కొలత పాత్ర అడుగు భాగమున కానీ మరే ఇతర భాగమున కాని నొక్కులు లేకుండా చూచుకొనవలెను. నొక్కులు వున్న యెడల ద్రవపదార్థములను తక్కువ పరిమాణములో పొందే ప్రమాదము కలదు.

### 9. ఆటోమీటర్లు / టాక్సీ మీటర్లు :

టాక్సీ బయలుదేరుటకు ముందు డ్రైవరు మీటరును కనిష్ఠ ధర స్థాయికి తీసుకెళ్ళునట్లు చూ

- ప్రతి ఆటోమీటర్‌కు మరియు గేర్ బాక్స్‌కు డిపార్ట్‌మెంట్ వారి సీళ్ళు సక్రమముగానున్నవా లేదా అనునది గమనించవలెను.

### సూచన :

- కొనుగోలుదారుడు రైతుల నుండి ధాన్యమును / పంటను కొనుగోలు చేయునపుడు నిర్ధారించిన బరువు కన్న, పసిమి క్రింద, మట్టి క్రింద 1కిలో నుండి 3 కిలోలు ధాన్యమును అధికముగా తీసుకొనుట చట్టరీత్యా నేరము.
- రైస్, ధాన్యము, విత్తనములు, ఎరువులు మరియు సిమెంటు సంచులను తప్పనిసరిగా కొనుగోలు దారుని (వినియోగదారుని) ఎదుట తూకమువేసి ఇవ్వవలయును.
- సూపర్ మార్కెట్‌లలో తప్పనిసరిగా ఒక ఎలక్ట్రానిక్ మిషన్ ఉండాలి. ప్యాకేజీలోని వస్తువు నికరము బరువు పైన ఏదైనా అనుమానము ఉన్న యెడల కొనుగోలుదారుడు ఆ ప్యాకేజీని ఎలక్ట్రానిక్ మిషన్‌పై ఉంచి బరువును సరిచూచుకోగలరు (Cross Check)
- L.P.G.: గ్యాస్ సిలిండర్ నికర బరువు 14 కేజీల 200గ్రా. ఉండవలెను. కొనుగోలుదారుని ఎదుట సిలిండర్‌ను తప్పనిసరిగా తూకమువేసి ఇవ్వవలయును.
- ఎయిర్‌పోర్ట్, రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్, సినిమా థియేటర్స్, హోటల్స్, మార్కెట్లు ప్రదేశములలో, కిరాణా, సూపర్ మార్కెట్‌లలో మరియు బస్సులలో, ప్యాకేజీమీద ముద్రించిన M.R.P. కంటే ఎక్కువగా చెల్లించరాదు.

### గమనిక :

వస్తువులు కొనిన ప్రతిసారి తప్పనిసరిగా బిల్లు తీసుకొనవలయును. తూనికలు, కొలతలలో మోసపోయినట్లు భావించిన యెడల, లీగల్ మెట్రాలజీ శాఖను సంప్రదించగలరు. నష్టపరిహారమును పొందుటకు మీకు దగ్గరలో ఉన్న రిజిష్టరు కాబడిన వినియోదారుల సంఘాలను / వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించగలరు.

**పై విషయములలో ఫిర్యాదులను ఈక్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు.**

**To Lodge Complaint, 08554-297098, SMS No. 8309336656**
**E-mail: aclmatp@gmail.com**

Dr. Aluri Sundar Kumar Dass, I.P.S., Ph.D.
I.G. of Police & Controller of Legal Metrology
Govt. of A.P, Gunadala,
Vijayawada - 520 004

Assistant Controller
Legal Metrology
# 1-942, American School of Nursing
Rudram Pet - Bypass
Ananthapuramu - 505 001
Ph : 08554 - 297098
e-mail: aclmatp@gmail.com